# అసమర్థుల జీవితయాత్ర

మనలో చాలా మంది పెద్ద కష్టాలకు అలవాటు పడి తిట్టుకున్నట్టు చిన్న చిన్న ఇబ్బందులకు నిలబడి తట్టుకోలేరు. పెద్ద కష్టం ఏదైనా వచ్చి మీదపడినపుడు నార్మల్ లైఫ్ స్తంభించిపోతుంది, "అయ్యో పాపం అలాగా" అంటూ అంతా సానుభూతికో, సహాయానికో వస్తారు. చిన్న ఇబ్బందులు పైకి చెప్పుకోవటానికి వీలుండదు. జీవితపు రొటీన్ను చిందర వందర చేసి పారేసే శక్తి చిన్నవాటికె ఎక్కువ. టన్ను రాయి వచ్చి మీదపడితే మనం అసలు మిగలక పోవచ్చు- అదే కంట్లో నలక పడితే టన్ను రాయి వచ్చిపడిన దానికంటె అనేక టన్నుల చిరాకూ హైరాణా పడిపోతాం. లైఫ్ ఈజ్ లైక్ దట్! వెధవ ప్రాణం సుఖానికీ ఓర్చుకోలేదు, కష్టానికీ ఓర్చుకోలేదు. ఎండకూ నిలబడలేదు. వానకూ తట్టుకోలేదు. ఆనందాన్ని సహించలేదు, విషాదాన్ని భరించలేదు.

కమింగ్ టు ది సబ్జెట్-అందరిళ్ళ సంగతి నాకు తెలీదు కాని మా ఇంట్లో ఏ వస్తువూ సమయానికి కనిపించదు. ఒకవేళ కొండ తవ్వినంత ప్రయత్నం చేసినా తీరా అది దొరికేసరికి వుపయోగకరంగా వుండదు. అది అంతే-

అగ్గిపెట్టెలో పుల్లలుండవు. పావలా కావలసొచ్చినప్పుడు పది రూపాయాల నోటుకి చిల్లరుండదు. వీధిలోకొస్తే మైలున్నర వాకింగ్

చేస్తే కాని రిక్షా కనపడదు. వెళ్ళక వెళ్ళక సినిమాకెళ్తే స్తంభం వెనకాల సీట్లో కూర్చోవాలిసొస్తుంది. రెండు రూపాయల నోటు మారిస్తే అందులో ఓ చిరిగిన నోటు ధర్మామీటరు దొరక్క కనిపిస్తుంది కాని అందులో ధర్మామీటరుండదు-ధర్మాఫ్లాస్కు బిరడా కనపడలేదా దాని లోపలి గ్లాసు పవరు తగ్గేనా వుంటుంది. క్రింద మూత విరిగిపోయేనా వుంటుంది. డిక్షనరీలో మనకు కావలసిన పేజీలు చిరిగిపోయుంటాయి. మనకు కావలసిన పుస్తకం ఎవరో అరువట్టికెళ్లి వుంటారు, మొగం చూసుకునే చిన్నద్దం ఎప్పుడూ బ్రద్దలయే వుంటుంది. మధ్యకు రెండుగా చీలి, బాత్రూంలో పంపు స్రూ్కలూజయి రాత్రింపగళ్ళు సీరియల్ నవలా కారుతూ వుంటుంది. సబ్బిళ్ళ నిండా ఇసక, పత్రికలకూ పుస్తకాలకూ అట్టలుండవు. మంచం ఎప్పుడూ గొయ్యిలానే వుంటుంది. పరుపు ముళ్ళ పరువులానూ, తలగడ దిండు వధ్య శిలలాను వుంటుంది. దీపం కళ్ళమీదే ప్రకాశిస్తుంది. ఫ్యాను గాలి ఎప్పుడూ ప్రక్కకే వీస్తుంది. చెప్పుల జోడు వర్షంలోనేపడి రోడ్డులో టప్పుమని తెగిపోతుంది. సీసాలకు మూతలుండవు, గాజు గ్లాసులు అచ్చిరావు, కప్పులకు సాసర్లుండవు. చేతి రూమాళ్ళకు అక్కవుంటుండదు-అవి కనపడని దేవుళ్ళు. రేడియో వాల్యూము హెచ్చదూ తగ్గదూ - ముల్లు ఒకే స్టేషన్లో బిగిసిపోతుంది. బయటి మెట్ల దగ్గర బల్బు ఎప్పుడూ మాడిపోతోంది. రెండో చెప్పు యెంత వెతికినా కనపడదు. అలారం టైంపీసు టైమూ చూపదు. అల్లారమూ కొట్టదు. ట్రంకు పెట్టెలకి అడుగుండదూ తాళాలుంటాయి కాని చెవులుండవు. కిటికీ రెక్కలు తెరచుకుంటాయి కాని మూసుకోవు. మధ్యాహ్నం వచ్చిన ఉత్తరాలు మళ్ళీ చూద్దామంటే కనపడవు. పళ్ళపొడి డబ్బాలో ముగ్గూ-తెల్ల సున్నం, అందరివీ ఒకేరంగు టూత్ బ్రష్లు, నాలిగ్గీసుకొనేవీ అంతే. పైజమ్మాలు బొందులు లోపలికి వెళ్ళిపోయి వుంటాయి. పంట్లాములకు గుండీలు కరువు. కాగితాలకు పిన్నులు కరువు ఇలా చెప్పుకొంటూపోతే ఇన్నన్నీ కావు బాబు ఇంటిబ్బం

దుల్-ఇలా ఎందుకుంటుందీ అంటే చెప్పలేం-ఇది అసమర్థుల జీవయాత్ర గనుక.

ఉన్నవి పారేసుకోడం లేదా పాడుచేసుకోవడం అవే మళ్ళీ మళ్ళీ కొనుక్కుంటూ వుండటం—రేడియోవాడు చెప్పినట్టు రికరింగ్, రికరింగ్, రికరింగ్, అవే—అవే—అవే—మళ్ళీ, మళ్ళీ, మళ్ళీ, కొనడం పారేసుకోడం కొనడం—నిజంగాచాలా విసుగ్గా వుంటుంది. గొడుగులు, చేతి రూమాళ్ళు, బెల్టులూ, దువ్వెనలూ, ప్లాస్కులూ ఒకటేమిటి జీవితావసర వస్తువులన్నీ మళ్ళీ మళ్ళీ వెర్రివాళ్ళల్లా కొంటూ వుండటం డామ్‌టీడియస్‌గా వుంటుంది ఏ వస్తువు కొన్నా అది మా యింట్లో క్రిందపడి బద్దలయిపోతుంది. లేదా



పాడై పోతుంది. సరదాపడి ఏదైనా బొమ్మపటం కట్టిద్దామనుకోండి—అద్దమైనా పగులుంది. ఫ్రేమైనా వూడిపోతుంది. టీపాయికొంటే దాని కోడేనా విరుగుతుంది. మీది బల్లైనా వూడొస్తుంది. లేదా పైగ్లాసు ముక్కలవుతుంది. నిరంతరం మా ఇంట్లో ఏదో దౌర్జన్యం హింసాకాండా జరిగి పోతున్నట్లు వస్తువులన్నీ పాడయిపోతూ వుంటాయి. అంచేత - ఏదైనా

కొందామని గాని సరదాగా తెచ్చి అలంకరిద్దామని గాని వుండదు- కారణం "మనంట్లో ఏనీ తిన్నగా వుండవు – ఎందుకు పోనిస్తూ కొత్త దుఃఖం' అంటారు మావారు.

ఉన్నవి పోతూంటే ఒక రకం ఏడుపు, కొత్తవి అవిలేవు ఇవిలేవు అని మరో రకం ఏడుపు.ఇన్ని ఏడుపులు ఎక్కడ ఏడుస్తాం. జీవితం ఇలా గుందేమని ఎడుపు అలా లేదేమని ఏడుపు–కొత్త వస్తువు ఏదైనా వస్తే అది పాడయి తీరుతుంది కదా–అందుకు మరో ఏడుపు - ఇన్ని దుఃఖాల మధ్య బతుకు బండిని లాగడం చాలా చాలా కష్టం.

అంచేత మేం సెన్సాఫ్ హ్యూమర్ని అడ్డంవేసుకుని నవ్వటం నేర్చుగున్నాం. ఏడావాల్సిన చోట లోపల్నే ఏడ్చి పైకి నవ్వుతూ తిరిగెయ్యటం, పోతేపోయిందిలే-అనుకోవడం, ఉన్నన్నాళ్ళు వుంది–ఏది శాశ్వతం? మనింట్లో డిసిప్లిన్‌లేదు. డిసిప్లిన్ లేదు అని అప్పుడప్పుడు మావారు గొడవపెడుతూ వుంటారు. మనమంతా పల్లెటూళ్ళ నుంచి పట్నాలకు పాకి వచ్చిన వారమే కదా-పై పొర గీకితే లోపఋన్నంచి "రస్టిక్స్" బయట పడతాడు. ఆంధ్రాస్ ఆర్ రస్టిక్స్ ఎపెన్షియల్లీ ఇందుకేమీ మినహాయింపు ల్లేవు. పారిశ్రామిక నాగరికత వచ్చి మీదపడితేనే కాని యీ క్రమశిక్షణా రాహిత్యం. పోతే పోయిందిలే. ఏంచేస్తాం వున్నదేదో వుంది లేందిలేదు అనే తత్వం పారిపోదు.

జీతాలెక్కువ వస్తున్నాయి. ఇంట్లో కందా ప్లేయర్సు ఎక్కువ యారు. చదువులూ చట్టు బండలూ, తిండీ గుడ్డా గుడుసూ ఖర్చులెక్కువ యాయి, షోకులు సరదాలు ఎక్కువయ్యాయి. కుటుంబ పరిస్థితులు మారాయి. నెల పొడుగూతా కాపర్సు కోసం తడువుకోవడమే– దినజారి పోతున్నామా-ఎదుగుతున్నామా తెలీటంలేదు.

జీవితం చాలా ఆర్గనైజుడుగా వుండాని. ఆలోచించి ప్రతి ఖర్చు చేయాలి. వేస్ట్ నథింగ్. ఆడంబరాలు తగ్గించుకోవాలి. పొదుపుచేయాలి.

ఇవన్నీ ఎవడికీ తెలీవు? ఎందుకని చేయలేకపోతున్నాం- ఏదైనా అయిపోయిందంటో భయమే-బ్రతుకంటే భయం పట్టుకుంది. కర్మా ధియరీతో సరిపెట్టుకుందామంటే మన అప్రయోజకత్వం బయటపడుతుందేమోననే బెంగ-ఆర్థికంగా, మానసికంగా, నైతికంగా హీనదశకు చేరుకుంటున్నామేమోనని భయంవేస్తోంది. గంగా కూలంకష పెక్కు భంగులు వివేక భ్రష్ట సంపాతముల్ అన్నారు కదా! మధ్య తరగతి పడిపోతున్నదంటే స్తంభాలు పడిపోతున్నాయన్న మాట. స్తంభాలు పడటం ఆరంభమయాక గోపురం కూలకుండా వుంటుందా? అంతవరకూ అసమర్థుల జీవయాత్ర బిక్కు బిక్కుగ్గా భయం భయంగా సాగవలసిందే-సాగుతూ వుంటుంది.

●